# రిపోర్టర్లు కావలెను

తొలి సమయం

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 309 గురువారం 27-11-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-




# ఎరోస్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతోంది

## - సీఎం రేవంత్ రెడ్డి

- యువతను తీర్చిదిద్దడానికి నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేశాం
- సాఫ్రాన్ సంస్థకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- హైదరాబాద్‌లో సాఫ్రాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఫెసిలిటీ ప్రారంభోత్సవంలో సీఎం

**హైదరాబాద్‌లో విమానయాన రంగానికి సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరో పార్క్‌లో ఫ్రెంచ్ దిగ్గజ సంస్థకు చెందిన సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా ఫెసిలిటీని ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. భారత ఏవియేషన్ రంగంలో ఇదో కీలక మలుపన్న మోదీ, సాఫ్రాన్ సంస్థకు కేంద్రం సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. ఫ్రెంచ్ దిగ్గజ సంస్థ సాఫ్రాన్ వాణిజ్య విమానాలకు శక్తినిచ్చే LEAP ఇంజిన్ల నిర్వహణ, మరమ్మత్తు, ఓవర్‌హాల్ సౌకర్యాన్ని కల్పించనుంది.**

ఏవియేషన్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో పేరెన్నిక గన్న సఫ్రాన్ సంస్థ డస్సాల్ట్ ఏవియేషన్‌కు చెందిన రఫేల్ ఫైటర్ జెట్‌లో వినియోగించే %వీ%88 ఇంజిన్ల కోసం మరో ప్రత్యేక మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ ఫెసిలిటీని త్వరలో ఏర్పాటు చేయనుంది. ఇవాళ్టి నుంచి భారతదేశ విమానయాన రంగం కొత్త ఊపును సంతరించుకుంటుందన్న ప్రధాని సాఫ్రాన్ ఏర్పాటు చేసిన ఎమ్ఆర్ఓ కేంద్రం వల్ల భారతదేశాన్ని గ్లోబల్ మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ హబ్‌గా తీర్చిదిద్దడంలో తోడ్పడుతుందని పేర్కొన్నారు. "భారత్ విమానయాన రంగం వేగంగా విస్తరిస్తున్నందున మెయింటనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ రంగం-ఎమ్ఆర్ఓ అవసరం కూడా పెరుగుతోంది. మన దేశం 85 శాతం ఎమ్ఆర్ఓ పని దేశం వెలుపలే జరుగుతోంది. దీని వల్ల ఖర్చు పెరుగుతోంది. ఎక్కువ సమయం పడుతోంది. విమానం చాలా రోజులు నేలపైనే ఉంటోంది. భారత్ వంటి విశాలమైన ఏవియేషన్ రంగానికి ఈ పరిస్థితి సరికాదు. అందుకే భారత ప్రభుత్వం దేశంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఎమ్ఆర్ఓ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. సాఫ్రాన్ సంస్థ అంతర్జాతీయ శిక్షణ, భారతీయ సంస్థలతో కలిసి దేశంలో తయారు చేసే శ్రామిక శక్తి రాబోవు సంవత్సరాల్లో ఎమ్ఆర్ఓ ఎకోసిస్టమ్‌కు కొత్త దిశను నిర్దేశిస్తుంది" -నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

**సాఫ్రాన్ సంస్థకు ధన్యవాదాలు :** సాఫ్రాన్ సంస్థ ఏర్పాటు హైదరాబాద్ అభివృద్ధిలో కీలక మైలురాయిగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఫ్రెంచ్ సంస్థకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా

మిగతా 2లో

## రాజ్యాంగ విధులే ప్రజాస్వామ్యానికి

# పునాదులు

- రాజ్యాంగ దినోత్సవం వేళ దేశ ప్రజలకు మోదీ లేఖ
- రాజ్యాంగ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని మోదీ పిలుపు
- విధులు సక్రమంగా నిర్వర్తిస్తేనే హక్కులు ఏర్పడతాయి!
- సర్దార్ పటేల్ స్ఫూర్తితోనే ఆర్టికల్ 370, 35ఏ రద్దు
- రాజ్యాంగం వల్లే ప్రధాని అయ్యాను



**ఢిల్లీ:** రాజ్యాంగ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని దేశ పౌరులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. పౌరుల రాజ్యాంగ విధులే బలమైన ప్రజాస్వామ్యానికి పునాదులని ఆయన చెప్పారు. బుధవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు సందేశమిస్తూ ప్రధాని మోదీ ఓ బహిరంగ లేఖను విడుదల చేశారు. ఓటుహక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు.

తొలిసారి ఓటుహక్కును పొందిన 18 ఏళ్ల యువతను సత్కరిస్తూ పాఠశాలలు, కాలేజీల్లో భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించాలని మోదీ పిలుపునిచ్చారు. బాధ్యతలను నిర్వర్తించే వైఖరి నుంచే హక్కుల ప్రవాహం జరుగుతుందని మహాత్మా గాంధీ విశ్వసించారని తెలిపారు. ప్రజలంతా బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తేనే సామాజిక, ఆర్థిక వికాసానికి పునాదులు పడతాయని భారత జాతిపిత చెప్పేవారని గుర్తుచేశారు.

డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, బీఆర్ అంబేద్కర్ వంటి ఎంతోమంది మహానుభావులు భారత రాజ్యాంగ రచనలో కీలక పాత్ర పోషించారని మోదీ కొనియాడారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్, బిర్సా ముండా, మహాత్మా గాంధీ చేసిన త్యాగాలు ఎనలేనివన్నారు. ఆ మహోన్నతులను తలచుకోగానే రాజ్యాంగ విధులు గుర్తుకొస్తాయని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏలో ప్రత్యేకంగా

మిగతా 2లో



# 'రాజ్యాంగంపై దాడి జరగనివ్వను

## - దానిని రక్షించడమే నా కర్తవ్యం'- రాహుల్ గాంధీ

భారత రాజ్యాంగం గురించి కీలక వ్యాఖ్యలు చేసిన రాహుల్

**ఢిల్లీ :** రాజ్యాంగం పేదలకు రక్షణ కవచమని, దానిని రక్షించడమే తన కర్తవ్యమని కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తెలిపారు. రాజ్యాంగంపై ఎటువంటి దాడిని అనుమతించబోమని ప్రజలు ప్రతిజ్ఞ చేయాలని కోరారు. రాజ్యాంగంపై ఏదైనా దాడి జరిగితే ముందు నిలబడే వ్యక్తిని తానేనని అన్నారు. రాజ్యాంగం సురక్షితంగా ఉన్నంత వరకు ప్రతి భారతీయుడి హక్కులు సురక్షితంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ మేరకు ఎక్స్‌లో రాహుల్ పోస్ట్ చేశారు. "భారత రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు. అది దేశంలోని ప్రతి పౌరుడు చేసిన పవిత్ర వాగ్దానం. ఏ మతమైనా, ఏ కులమైనా, ఏ ప్రాంతం వారైనా, ఏ భాష మాట్లాడినా, పేదలైనా, ధనికులైనా రాజ్యాంగం ద్వారా సమానత్వం, గౌరవం, న్యాయం పొందుతారు. రాజ్యాంగం పేదలు, అణగారిన వర్గాలకు చెందిన ప్రతి పౌరుడి గొంతుకకు రక్షణ కవచం. రాజ్యాంగం సురక్షితంగా ఉన్నంత కాలం ప్రతి భారతీయుడి

మిగతా 2లో

# భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగం: రాష్ట్రపతి ముర్ము

- భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా 'సంవిధాన్ సదన్' సెంట్రల్ హాల్‌లో ద్రౌపది ముర్ము ప్రసంగం
- రాజ్యాంగంలో సామాజిక న్యాయానికి పెద్దపీట



భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. బుధవారం దిల్లీ సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్ వేదికగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి సీపీ రాధాక్రిష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ విపక్ష నేత

మిగతా 2లో

# 'భారత్‌లో అరుణాచల్ విడదీయరాని అంతర్భాగం'- చైనా వ్యాఖ్యలను ఖండించిన విదేశాంగ శాఖ

## - చైనా ఎంత తిరస్కరించినా మార్చలేరని తేల్చిచెప్పిన భారత్



అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో విడదీయరాని అంతర్భాగమేనని చైనాకు భారత్ మరోసారి స్పష్టం చేసింది. ఈ విషయంపై ఎంత తిరస్కరణ తెలిపినా వాస్తవం మారదని తేల్చిచెప్పింది. చైనాలోని షాంఘై విమానాశ్రయంలో అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన భారతీయ మహిళ పెమా వాంగ్‌జమ్ థాంగ్‌డాక్‌ను నిర్బంధించిన ఘటనపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటన దౌత్యపరంగా పెద్ద వివాదంగా మారుతోంది. మీడియాతో మాట్లాడిన విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ

మిగతా 2లో

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏం చేసినా ఒక మిషన్ ఉంటుంది.. అదే 'కమీషన్': హరీశ్ రావు ఎద్దేవా

- కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు రూ.50 వేల కోట్ల పవర్ స్కామ్‌కు తెరలేపిందని ఆరోపణ
- పవర్ ప్లాంట్ల ఏర్పాటుతో 30, 40 శాతం కమీషన్లు తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శ



2



2

# కర్ణాటక సంక్షోభాన్ని నేను, సోనియా, రాహుల్ గాంధీ పరిష్కరిస్తాం: మల్లికార్జున ఖర్గే

- కర్ణాటకలో 'సీఎం' ఎవరనేది - నేను, సోనియా, రాహుల్ గాంధీ నిర్ణయిస్తాం: మల్లికార్జున ఖర్గే

# 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, 17 శాతానికి తగ్గించారు: కేటీఆర్

- రిజర్వేషన్ల తగ్గింపు, ప్రజాధనం దుర్వినియోగంపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్
- కులగణన ఆదర్శమని రాహుల్ గాంధీ చెప్పారు కానీ ఉన్న రిజర్వేషన్లు తగ్గించారని వ్యాఖ్య
- హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారని ఆరోపణ



2

# ఎరోస్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతోంది

ఉందన్నారు. హైదరాబాద్‌ను ఎంచుకున్న సాఫ్రాన్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. సాఫ్రాన్ సంస్థ ఏర్పాటు హైదరాబాద్ అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని, ఎరోస్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతోందన్నారు.
ఏవియేషన్‌కు చెందిన ఎన్నో సంస్థలు ఇప్పటికే హైదరాబాద్‌లో నెలకొన్నాయని, ఏవియేషన్, ఎరోస్పేస్‌కు చెందిన ఉన్నత నిపుణులు కూడా హైదరాబాద్ ఉన్నారని పేర్కొన్నారు. హైదరాబాద్, బెంగళూర్ మధ్య వైమానిక, రక్షణ రంగ కారిడార్ ఏర్పాటు చేయాలని ప్రధానిని సీఎం కోరారు. "ఏరోస్పేస్, రక్షణ రంగంలో ఈ కొత్త ఫెసిలిటీ తెలంగాణ అభివృద్ధిలో కీలకమైన మైలురాయి. ఏరోస్పేస్, రక్షణ రంగంలో హైదరాబాద్ భారత్‌కు మేజర్ హబ్‌గా ఉంది. మా వద్ద 25 అతిపెద్ద అంతర్జాతీయ సంస్థలు, 1500 ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. మా ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఎంఎస్ఎంఈ విధానం దేశంలోనే అత్యుత్తమంగా నిలిచాయి. అత్యంత సంక్లిష్టమైన, కచ్చితమైన ఇంజనీరింగ్ ప్రాజెక్టులకు తెలంగాణ ప్రథమ ఎంపికగా ఉంది. సాఫ్రాన్ వంటి భాగస్వాములకు తెలంగాణ మద్దతు కొనసాగిస్తుంది. ప్రపంచస్థాయి సౌకర్యాలు కల్పిస్తుంది. డిఫెన్స్, ఏరోస్పేస్ రంగాన్ని ప్రోత్సహిస్తుంది" -రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి
ఏవియేషన్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో పేరెన్నిక గన్న సఫ్రాన్ సంస్థ దస్సాల్ట్ ఏవియేషన్‌కు చెందిన రఫేల్ ఫైటర్ జెట్‌లో వినియోగించే %వీ%88 ఇంజిన్ల కోసం ప్రత్యేక మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ ఫెసిలిటీని ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం జీఎంఆర్ ఏరోపార్క్‌లోనే ఏర్పాటు చేసే ప్రత్యేక ఫెసిలిటీ కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు, విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు భూమిపూజ చేశారు. సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా ఫెసిలిటీ 2026లో అందుబాటులోకి రానుంది. ఏటా 300 లీప్ ఇంజిన్లకు సేవలందించే ఈ ఫెసిలిటీ 2035 నాటికి పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుంది. ఈ ఫెసిలిటీ ద్వారా వెయ్యి మందికి పైగా అత్యంత నైపుణ్యం కలిగిన భారతీయ సాంకేతిక నిపుణులు, ఇంజినీర్లకు ఉపాధి లభించనుంది.
ఈ కొత్త ఫెసిలిటీలో స్వదేశీ సామర్థ్యాలను అభివృద్ధి చేయడం వల్ల విదేశీ మారక ద్రవ్య నిల్వల వినియోగం తగ్గటం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. ఈ ఫెసిలిటీ ద్వారా భారతదేశం ప్రపంచ విమానయానానికి హబ్‌గా మారనుంది.

# రాజ్యాంగ విధులే ప్రజాస్వామ్యానికి పునాదులు

ప్రాథమిక విధుల ప్రస్తావన ఉందని ప్రధాని చెప్పారు. సమష్టిగా సామాజిక, ఆర్థిక వికాసాన్ని సాధించే మార్గాలపై ఈ విధులు దిశానిర్దేశం చేస్తాయన్నారు. పౌరులంతా ఎవరి విధులను వారు సక్రమంగా నిర్వర్తిస్తేనే సమాజంలో హక్కులు ఏర్పడతాయని గాంధీజీ చెప్పేవారని ప్రధాని మోదీ పేర్కొన్నారు.
వికసిత భారత్ దిశగా దేశం పయనిస్తున్న ఈ తరుణంలో విధులను నిర్వర్తించడానికి అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని దేశ ప్రజలకు ఆయన సూచించారు. ఇప్పుడు భారత ప్రభుత్వం రూపొందిస్తున్న విధానాలు, తీసుకుంటున్న నిర్ణయాలు రాబోయే తరాల జీవితాలను మారుస్తాయన్నారు. దేశం మనకు చాలా ఇచ్చిందనే ఆలోచన వస్తే, ప్రతీ ఒక్కరు బాధ్యతాయుతంగా, స్వచ్ఛందంగా విధులను నిర్వర్తించేందుకు సిద్ధమైపోతారని మోదీ పేర్కొన్నారు. మన ప్రతీ చర్య, ప్రతీ నిర్ణయం దేశ లక్ష్యాలు, ప్రయోజనాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని, తద్వారా భారత రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను నెరవేర్చాలని కోరారు.
సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చొరవ, దార్శనికత వల్లే భారతదేశ రాజకీయ ఏకీకరణ సాధ్యమైందని మోదీ అన్నారు. ఆయన స్ఫూర్తితోనే సాహసోపేతంగా ఆర్టికల్ 370, 35ఏలను రద్దు చేశామన్నారు. ఇప్పుడు జమ్మూకశ్మీరులోనూ రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలు అవుతోందన్నారు. మహిళలు, అణగారిన వర్గాల ప్రజలకూ రాజ్యాంగ హక్కులు దక్కేలా చేస్తున్నామని మోదీ తెలిపారు. "భారత రాజ్యాంగం వల్లే నేను దేశ ప్రధాని అయ్యాను. నేనొక సామాన్య కుటుంబం నుంచి వచ్చాను.
ఆర్థికంగా మా కుటుంబం పరిస్థితి అంతంతే. అయినా నేను గత 24 ఏళ్లుగా దేశ ప్రజలకు సేవ చేయగలుగుతున్నాను. నాకు బాగా గుర్తుంది, 2014లో తొలిసారి పార్లమెంటు భవనంలోకి అడుగుపెట్టేటప్పుడు వినమ్రంగా వంగి మెట్లకు మొక్కాను.
ఎందుకంటే అది ప్రజాస్వామ్య దేవాలయం. 2019లో పార్లమెంటు సెంట్రల్ హాల్ వేదికగా నేను వినమ్రంగా వంగి నుదుటితో భారత రాజ్యాంగ గ్రంథాన్ని తాకి నమస్కారాలు సమర్పించాను. నాలాంటి ఎంతోమందికి ఎన్నో అవకాశాలను భారత రాజ్యాంగం ఇచ్చింది. నా లాంటి వాళ్లకు కలలు కనే శక్తిని, ఆ దిశగా పనిచేసేలా బలాన్ని రాజ్యాంగమే ప్రసాదించింది" అని ప్రధాని మోదీ తెలిపారు.

**రాజ్యాంగం వల్లే సమానమైన హక్కులు : హోంమంత్రి అమిత్‌షా**

రాజ్యాంగం వల్లే దేశ ప్రజలందరికీ సమానమైన హక్కులు, గౌరవపూర్వక జీవితాలు లభించాయని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలను చైతన్యపరిచే గొప్ప సందేశాన్ని ప్రధాని మోదీ విడుదల చేశారని చెప్పారు.
1949 నవంబరు 26న భారత రాజ్యాంగానికి ఆమోదముద్ర లభించిందని, నాటి నుంచే ఏటా నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని గుర్తుచేశారు. రాజ్యాంగ రచనలో కీలక పాత్ర పోషించిన బాబాసాహెబ్ అంబేద్కర్, రాజేంద్ర ప్రసాద్‌లను ఈ దేశం ఎన్నటికీ మరువదన్నారు. రాజ్యాంగ దినోత్సవం వేళ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగం: రాష్ట్రపతి ముర్ము

మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి కీలక ప్రసంగం చేశారు. కార్యక్రమానికి హాజరైన వారితో భారత రాజ్యాంగ ప్రవేశికను చదివించారు. తెలుగు, ఒడియా, అస్సామీస్, కశ్మీరీ, బోడో, పంజాబీ, నేపాలీ, మరాఠీ, మళయాలం భాషల్లో ప్రచురించిన భారత రాజ్యాంగ గ్రంథం డిజిటల్ వర్షన్‌లను ఈ సందర్భంగా రాష్ట్రపతి విడుదల చేశారు. భారత్ కే సంవిధాన్ మే కళా ఔర్ కాలిగ్రఫీ శీర్షికతో ఒక స్మారక బుక్‌లెట్‌ను రిలీజ్ చేశారు.
ప్రజల స్వాభిమానాన్ని కాపాడే ఎన్నో హక్కులను దేశ ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రాజ్యాంగం మనకు గొప్ప కర్తవ్య బోధ చేస్తోందని పేర్కొన్నారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో రాజ్యాంగమే మార్గదర్శి అని ఆమె స్పష్టం చేశారు. శాసనాల్లో ఎన్ని మార్పులు చేసినా రాజ్యాంగానికి లోబడి ఉన్నామన్నారు. రాజ్యాంగంలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారని, అందులో భాగంగానే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను తీసుకొచ్చినట్లు రాష్ట్రపతి చెప్పారు. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా ఎదగనుందని, ఆర్థిక ఏకీకరణలో భాగంగా జీఎస్టీ వ్యవస్థను తీసుకొచ్చామన్నారు.

**జాతీయతావాదం దిశగా పౌరులను నడిపే గొప్ప గ్రంథం**

వలసవాద మనస్తత్వాన్ని త్యజించి, జాతీయతావాద ఆలోచనా వైఖరి దిశగా పౌరులను నడిపే గొప్ప గ్రంథం రాజ్యాంగం అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. మహిళలు, యువత, ఎస్సీలు, ఎస్టీలు, రైతులు, మధ్యతరగతి, కొత్తగా మధ్యతరగతిలో చేరుతున్న వారు భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని రాష్ట్రపతి తెలిపారు. ఇటీవలి కాలంలో 25 కోట్ల మంది భారతీయులను దారిద్ర్య రేఖ నుంచి బయటికి తీసుకురావడం అనేది భారతదేశ గొప్ప విజయమని ఆమె కొనియాడారు.

**ఇదే రోజున, ఇదే భవనంలో రాజ్యాంగాన్ని ఆమోదించారు**

"1949 సంవత్సరంలో సరిగ్గా ఇదే రోజున (నవంబరు 26), ఇదే భవనం(రాజ్యాంగ సభ సెంట్రల్ హాల్) వేదికగా భారత ప్రజలు రాజ్యాంగాన్ని ఆమోదించారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక, కొంతకాలం పాటు తాత్కాలిక పార్లమెంటుగానూ రాజ్యాంగ సభ సేవలు అందించింది. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ వ్యవహరించారు. ఆయనే మన రాజ్యాంగ ప్రధాన రూపకర్త. ఈ గొప్ప చారిత్రక సందర్భం వేళ మీ అందరి నడుమ ఉన్నందుకు నేను సంతోషిస్తున్నాను. దేశ ప్రజల వ్యక్తిగత, ప్రజాస్వామిక హక్కులకు సదా రక్షణ లభించాలని భారత రాజ్యాంగ రూపకర్తలు కోరుకున్నారు" అని రాష్ట్రపతి ముర్ము చెప్పారు.

**భారత్ ఎప్పటికీ ఒక్కటే అని రాజ్యాంగం నిరూపించింది : ఉప రాష్ట్రపతి సీపీ రాధాక్రిష్ణన్**

"ప్రవేశిక భారత రాజ్యాంగానికి ఆత్మ లాంటిది. భారత్ ఒక్కటే, సదా అది ఒక్కటిగానే ఉంటుందని రాజ్యాంగ ప్రవేశిక నిరూపించింది. వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా భారత పౌరులంతా కలిసి పనిచేయాలి. ప్రజా ప్రతినిధులంతా ప్రజల సముచిత కోరికలు, డిమాండ్లను సాధించేందుకు కృషి చేయాలి. ఆ దిశగానే వారు అసెంబ్లీలు, పార్లమెంటులలో చర్చలు జరపాలి. ప్రజల భాగస్వామ్యం లేనిదే ఏ దేశమూ గొప్పదిగా ఎదగలేదు. మనమంతా మన పాత్రలను, బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించాల్సి ఉంటుంది. ఈ ప్రత్యేకమైన రోజున నేను మన రాజ్యాంగానికి ప్రణామాన్ని సమర్పిస్తున్నాను. రాజ్యాంగం బోధించిన విలువలకు కట్టుబడి నడుచుకుంటామని మనమంతా ప్రతిన బూనుదాం. సులభతరమైన జీఎస్టీ వ్యవస్థ వల్ల వన్ నేషన్ వన్ ట్యాక్స్ విధానం అందుబాటులోకి వచ్చింది. దీనివల్ల వ్యాపారాలు చేయడం ఈజీగా మారింది. ప్రజల అభ్యున్నతికి మార్గం సుగమం అయింది. సామాజిక న్యాయం, బలహీనవర్గాల ఆర్థిక సాధికారతకు రాజ్యాంగం ప్రాధాన్యత ఇచ్చింద" అని సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో ఉప రాష్ట్రపతి సీపీ రాధాక్రిష్ణన్ ప్రసంగించారు.

**రాజ్యాంగాన్ని అనుసరిస్తే 2047కల్లా వికసిత్ భారత్ : లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా**

"రాజ్యాంగాన్ని, దాని సందేశాన్ని దేశ ప్రజలంతా అనుసరిస్తే 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారుతుంది. ఇందుకోసం వికసిత భారత్ అనేది మనందరి ఏకైక లక్ష్యంగా మారాలి. రాజ్యాంగ లక్ష్యాలు, విలువలను మనం పాటిస్తేనే, వాటికి అనుగుణంగా నడుచుకుంటేనే వికసిత భారత్‌ను సాధించగలం. అభివృద్ధి, న్యాయం, ఐక్యత, స్నేహభావం, మానవత్వం అనే అంశాల సమాహారంగా ఉండే వికసిత భారత్‌ను సాకారం చేద్దాం. ఈ పవిత్రమైన సంవిధాన్ సదన్‌లోనే భారత రాజ్యాంగ రచన జరిగింది. ఇందులోనే మన రాజ్యాంగానికి 1949 నవంబరు 26న ఆమోదముద్ర లభించింది. దేశ ప్రజల ఆశయాలు ప్రతిబింబించేలా రాజ్యాంగాన్ని రచించారు" అని సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ప్రసంగించారు.

# 'భారత్‌లో అరుణాచల్ విడదీయరాని అంతర్భాగం'- చైనా వ్యాఖ్యలను ఖండించిన విదేశాంగ శాఖ

చేసిన తాజా వ్యాఖ్యలను పూర్తిగా తోసిపుచ్చారు. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమని తెలిపారు. ఈ విషయం స్వయంప్రతిపాదితమైన వాస్తవమని చెప్పారు. చైనా ఎంత తిరస్కరించినా దీన్ని మార్చలేరని ఆయన చెప్పారు.

**వీసా రహిత రవాణా ఉన్నప్పటికీ నిర్బంధం!**

జపాన్‌కు ప్రయాణిస్తున్న పెమా వాంగ్‌జమ్ థాంగ్‌డాక్ షాంఘై పుడాంగ్ విమానాశ్రయంలో ట్రాన్సిట్‌లో ఉండగా చైనా ఇమ్మిగ్రేషన్ అధికారులు ఆమెను అడ్డుకున్నారన్నది తెలిసింది. 24 గంటల వరకూ వీసా లేకుండా ట్రాన్సిట్‌కు అనుమతించే నిబంధన చైనాలో అమల్లో ఉన్నప్పటికీ, ఆమెను 18 గంటల పాటు నిలిపివేసి ప్రశ్నించినట్లు సమాచారం.
ఈ చర్య అంతర్జాతీయ విమాన ప్రయాణ నిబంధనలకు స్పష్టమైన ఉల్లంఘన అని భారత విదేశాంగశాఖ పేర్కొంది. చైనా ఇప్పటికీ ఆ నిర్బంధంపై సరైన కారణం చెప్పలేకపోతోందని తెలిపింది. ఇది వాణిజ్య విమాన ప్రయాణానికి సంబంధించిన అనేక అంతర్జాతీయ ఒప్పందాలను ఉల్లంఘిస్తోందని జైస్వాల్ తెలిపారు.

**అనవసర ప్రశ్నలు వేసి, ఎగతాళి చేశారని!**

భారత్ చేసిన ఆరోపణలను బీజింగ్ తిరస్కరించింది. పెమా వాంగ్‌జమ్‌ను ఎలాంటి బలవంతపు చర్యలు లేకుండా, చట్టబద్ధమైన ప్రక్రియల ప్రకారం మాత్రమే తనిఖీ చేశామని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావో నింగ్ తెలిపారు.
ఆమెపై ఎలాంటి చర్యలు లేదా ఉద్దేశపూర్వక వేధింపులు జరగలేదని చైనా స్పష్టం చేసింది.
అయితే పెమా వాంగ్‌జమ్ మాత్రం దీనికి విరుద్ధంగా అనుభవాలను వివరిం చింది. తనపై చైనా అధికారులు భారత పౌరసత్వం గురించి అనవస ర ప్రశ్నలు వేసి, ఎగతాళి చేశారని ఆమె వెల్లడించింది. 18 గంటల కష్టసాధ్యమైన పరిస్థితిని దిల్లీ, బీజింగ్‌లోని భారత దౌత్య కార్యాల యాలు జోక్యం చేసుకున్న తర్వాతే ముగిసిందని ఆమె చెప్పింది.

**భారత్ నుంచి కఠిన డిమార్షే**

ఈ ఘటనపై భారత్ అధికారికంగా తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ చైనాకు డిమార్షే జారీ చేసింది. దిల్లీలోని చైనా రాయబార కార్యాలయానికి, బీజింగ్‌లోని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖకు భారత్ ఒకేసారి పత్రాలు పంపింది. భారత పౌరులతో ఇలాంటి వ్యవహారం అంగీకారయోగ్యం కాదని స్పష్టం చేసింది.

**అరుణాచల్‌పై పాత వివాదం- కొత్త ఉద్రిక్తత**

అరుణాచల్ ప్రదేశ్‌పై చైనా తరచూ అనవసరమైన హక్కుల వాదన చేస్తుంటుంది. కానీ భారత్ ఎప్పటిలానే దీనిని పూర్తిగా తిరస్కరించింది. "ఇది చర్చకు వస్తుంది అనే ప్రశ్నే లేదు. అరుణాచల్ ప్రదేశ్ భారతదేశ భాగమనేది తార్కికంగా, చారిత్రకంగా, పరిపాలనా రీతిలో స్పష్టం" అని ప్రభుత్వ వర్గాలు తెలియజేశాయి. ఈ తాజా ఘటనతో భారత్-చైనా సంబంధాల్లో మరోసారి ఉద్రిక్తత పెరిగింది. లద్దాఖ్‌లో సరిహద్దు సమస్యలు ఇంకా కొనసాగుతున్న వేళ, భారత పౌరురాలిపై చైనా చర్య మరో కొత్త వివాదానికి దారితీసింది.

# ఇమ్రాన్ ప్రాణాలతో ఉన్నట్లా లేనట్లా

ఇమ్రాన్ ప్రాణాలతో ఉన్నట్లా లేనట్లా పాక్ సైన్యంచేతిలో అంతం అయ్యాడా? సైనిక చీఫ్ మునీర్ సైగలతోనే లాకప్ డెత్? అఫ్ఘన్...ఖైబర్ ప్రాంత మీడియా అధికారుల వెల్లడి కట్టుదిట్టమైన అడియాలా జైలువద్దకు జనం రాక ఎటువంటి ప్రకటన వెలువరించని పాక్ ప్రభుత్వం ఇస్లామాబాద్ : క్రికెట్ బ్రాండ్, పాకిస్థాన్ రాజకీయాల్లో సంచలనమై, పాకిస్థాన్ తెహరీక్ ఏఇన్సాఫ్ (పిటిఐ) పార్టీ పెట్టి ప్రధాని అయిన ఇమ్రాన్ ఖాన్ ఎక్కడున్నాడు? ఏ స్థితిలో ఉన్నాడు? అనేది పాక్‌లోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా తీవ్రసంచలనం అయింది. అత్యంత అల్ప స్థాయి అవినీతి ఆరోపణలపైనే జైలుపాలయిన ఇమ్రాన్ ఖాన్ దాదాపుగా మూడు సంవత్సరాలుగా రావల్పిండిలోని అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల కంచుకోట వంటి జైలు అడియాలా కారాగాచంలో మగ్గిపోతున్నాడు. అయితే ఇమ్రాన్ ఖాన్‌ను జైలులోనే తీవ్రంగా హింసించి పాక్ సైనిక వర్గాలు ఆయన ఏకాంత సెల్‌లోనే మట్టుపెట్టారనే వార్తలు పాక్ అంతటా వ్యాపించాయి. ఇప్పుడు ఈ జైలు వెలుపల అత్యధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, ఆయన అభిమానులు వచ్చి చేరుతున్నారు. మంగళవారం రాత్రి నుంచే జైలు ఆవరణ అంతటా జనం కోపోద్రిక్తులై నింది పోయి ఉన్నారు. %ూశ్రీంశీ =ఖుఃం% - భారతీయ విమానయానానికి సాఫ్రాన్ సొబగులు %ూఃజవతీఅంవఏవత్% మరిన్ని



కనుగొనండి రాష్ట్ర వార్తలు వార్తల సబ్‌స్క్రిప్షన్ పవర్ బ్యాంకులు జిల్లా వార్తలు క్రీడా ఈవెంట్ టిక్కెట్లు తాజా వార్తలు స్మార్ట్‌ఫోన్లు క్రీడా పరికరాలు జాబ్ నోటిఫికేషన్స్ డిజిటల్ కెమెరాలు జైలులోనే ఇమ్రాన్‌ను చంపివేయాలని పాకిస్థాన్ శక్తివంత సైనిక విభాగం అధినేత జనరల్ అసిమ్ మునీర్ ఇటీవల ఆదేశించారని, ఈ మేరకు తరువాతి క్రమంలో ఇమ్రాన్‌ను మట్టుపెట్టారని ప్రచారం జరుగుతోంది. తమ నేత ఎక్కడున్నాడు? తమకు చూపించాలని కోరుతూ జైలు పరిసరాలలో జనం చేరుకుని నినాదాలకు దిగుతున్నారు. ఇమ్రాన్ ఖాన్ సోదరిలు కూడా ఆయన పరిస్థితి పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఇక బెలూచిస్తాన్, అఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రిత్వశాఖల నుంచి కూడా సోషల్ మీడియా ద్వారా ఇమ్రాన్ హత్య జరిగిందనే ప్రకటనలు వెలువడుతున్నాయి. వీటిని జనం ఎక్కువగా విశ్వసిస్తున్నారు. ఖాన్‌ను కస్టడీలో చంపేశారని వదంతులు రావడంతో పలు దేశాలలో ప్రత్యేకించి దుబాయ్ ఇతర ప్రాంతాలలో దీని నిర్ధారణకు దౌత్యవర్గాలు యత్నిస్తున్నాయి. %ూశ్రీంశీ =ఖుఃం% - నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ జైలులోనే ఆయనను చంపివేసి, తరువాత భౌతిక కాయాన్ని గుర్తు తెలియని ప్రాంతానికి తీసుకువెళ్లారని అఫ్ఘనిస్థాన్ మీడియా వార్తలు వెలువరించింది. అయితే ఇమ్రాన్ మృతి వార్తలను లేదా ఆయన లాకప్ డెత్ గురించి ఎక్కడ కూడా అధికారిక నిర్ధారణ జరగలేదు. పాకిస్థాన్ అధికార వర్గాలు ఇప్పటివరకూ దీనిపై ఎటువంటి స్పందన వెలువరించలేదు. ఇమ్రాన్ సజీవంగా ఉంటే తరువాత రాజకీయంగా తమకు ఎదుర్కొనేందుకు వీలుందని పాక్ సైన్యం నిర్ధారించుకుంది. దీనిని ఐఎస్ఐ బలపర్చింది, దీనితోనే జైలులోపలికి సైనిక వర్గాలు చేరుకుని వీలును చూసుకుని మట్టుబెట్టినట్లు తేలింది

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏం చేసినా ఒక మిషన్ ఉంటుంది.. అదే 'కమీషన్': హరీశ్ రావు ఎద్దేవా

కమీషన్లు ఎలా కొల్లగొట్టాలని మాత్రమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలోచన చేస్తోందని వ్యాఖ్య తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏదైనా చేస్తే అందులో ఒక మిషన్ ఉంటుందని, అదే 'కమీషన్' అని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు రూ.50 వేల కోట్ల పవర్ స్కామ్‌కు తెరలేపిందని ఆరోపించారు. ఇందులో పవర్ ప్లాంట్ల ఏర్పాటుతో 30, 40 శాతం కమీషన్లు తీసుకునేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. కమీషన్లు ఎలా కొల్లగొట్టాలని మాత్రమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలోచన చేస్తోందని విమర్శించారు.
వాటాల పంపిణీ విషయంలో మంత్రులు ఘర్షణ పడుతున్నారని వ్యాఖ్యానించారు. మంత్రుల కుటుంబ సభ్యులే బయటకు వచ్చి వాటాల అంశంపై మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అరాచ కాలకు కేంద్రంగా కాంగ్రెస్ ప్రభుత్వం మారుస్తోందని అన్నారు. కొత్తగా పాల్వంచ, రామగుండం, మక్తల్‌లో 2,400 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి రూ. 50 వేల కోట్లు అవసరమని అన్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.19 వేల కోట్లు చెల్లించాలని పేర్కొన్నారు. అప్పుగా రూ. 40 వేల కోట్లు తీసుకు రావాలని, దీనిని ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు.

## 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, 17 శాతానికి తగ్గించారు: కేటీఆర్

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, ఉన్న 24 శాతం నుంచి 17 శాతానికి తగ్గించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రిజర్వేషన్ల తగ్గింపు, ప్రజాధనం దుర్వినియోగంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో కులగణన దేశానికి ఆదర్శమని రాహుల్ గాంధీ అన్నారని, కానీ ఇప్పుడున్న రిజర్వేషన్లు కూడా తగ్గించారని విమర్శించారు. కేటీఆర్ ఈరోజు వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరంగల్ జిల్లా అంటేనే పత్తి పంటకు, అజంజాహీ మిల్లుకు పేరుగాంచిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ జిల్లా పూర్వవైభవం కోల్పోయిందని అన్నారు. అలాంటి వరంగల్ జిల్లాలో కేసీఆర్ అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేశారని తెలిపారు. వరంగల్‌కు మళ్లీ టెక్స్‌టైల్ హబ్ గుర్తింపు తెచ్చిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ దందా చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. 9,300 ఎకరాల పారిశ్రామిక భూములను విక్రయించి, రాహుల్ గాంధీకి తెలంగాణను ఏటీఎంగా చేయాలని చూస్తున్నారని దుయ్యబట్టారు.
హైదరాబాద్ నగరం లోపల ఉండే కాలుష్య కారక పరిశ్రమలను, ఫార్మా పరిశ్రమను తరలించడానికి ఫార్మా సిటీని తమ ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి రూ.5 లక్షల కోట్ల భూకుంభకోణానికి పాల్పడాలని చూస్తున్నారని మండిపడ్డారు. దీనిని తాము ఎట్టి పరిస్థితుల్లోనూ చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.

## కర్ణాటక సంక్షోభాన్ని నేను, సోనియా, రాహుల్ గాంధీ పరిష్కరిస్తాం: మల్లికార్జున ఖర్గే


కర్ణాటకలో 'ముఖ్యమంత్రి మార్పు' అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం క్లారిటీ ఇచ్చారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య ఉన్న టగ్-ఆఫ్-వార్ త్వరలోనే పరిష్కారమవుతుందని చెప్పారు. 'సోనియా, రాహుల్ గాంధీ, తాను కలిసి ఈ సమస్యను పరిష్కరిస్తాం' అని ఖర్గే స్పష్టం చేశారు. కాగా, రానున్న 48 గంటల్లో రాహుల్-ఖర్గేల సమావేశం జరగనుందని, ఆ తర్వాత, బహుశా శుక్రవారం సిద్ధరామయ్య, డీకేఎస్‌లను దిల్లీకి పిలిపించనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.
**రంగంలోకి రాహుల్ గాంధీ...** కర్ణాటక ముఖ్యమంత్రి సీటు కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ల మధ్య కొన్నాళ్లుగా టగ్-ఆఫ్-వార్ కొనసాగుతోంది. ప్రస్తుతం విదేశాల్లో ఉన్న రాహుల్ గాంధీ, ఈ సమస్యను పరిష్కరించేందుకు స్వయంగా రంగంలోకి దిగారు. 'వేచి ఉండండి. నేను మీకు కాల్ చేస్తా' డీకే శివకుమార్‌కు ఓ మెసేజ్ పెట్టారు. దీనితో కర్ణాటక రాజకీయాలు మరింత రసవత్తరంగా మారాయి. ఈ నేపథ్యంలోనే డీకే శివకుమార్ మరోసారి దిల్లీకి వెళ్లేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీని కలిసేందుకు ఆయన ప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తోంది.
ముఖ్యమంత్రి సీటు విషయంగా, డీకే శివకుమార్ మంగళవారం అర్ధరాత్రి పీడబ్ల్యూడీ మంత్రి సతీష్ జార్కిహోళితో సమావేశం అయినట్లు సమాచారం. రహస్య ప్రాంతంలో వీరి భేటీ జరిగినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. ఇరువురి మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకునే ప్రయత్నాల్లో భాగంగానే ఇది జరిగినట్లు తెలుస్తోంది. నాయకత్వ మార్పుపై ఊహాగానాలు వెలువడుతున్న వేళ, వీరిద్దరి రహస్య సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.
**200 శాతం శివకుమారే సీఎం!..** కర్ణాటక రామనగర్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మంగళవారం మాట్లాడుతూ, కాంగ్రెస్ చీఫ్ శివకుమార్ పట్ల సానుభూతితో ఉన్నారని, పైగా 100 మంది ఎమ్మెల్యేలు ఆయనకు మద్దతుగా ఇస్తున్నారని పేర్కొన్నారు. కనుక శివకుమార్ 200 శాతం కర్ణాటక ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు.
**డిసెంబరు 1లోపే సీఎం మార్పు!..** కర్ణాటకలో సీఎం మార్పుపై జరుగుతున్న ప్రచారానికి కాంగ్రెస్ అధిష్ఠానం త్వరలోనే చెక్ పెట్టనున్నట్లు తెలుస్తోంది. డిసెంబరు 1న పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యే నాటికి హైకమాండ్ నాయకత్వ మార్పుపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ సీనియర్ నాయకులు చెబుతున్నారు. దీనిపై చర్చించేందుకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలు త్వరలోనే భేటీ అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మార్చి నెల వరకు యథాస్థితిని కొనసాగించాలని, మంత్రివర్గ విస్తరణ కోసం సిద్ధరామయ్య వర్గం పట్టుపడుతోంది. అయితే, డీకే శివకుమార్‌కు సీఎం పదవి కట్టబెట్టాల్సిందనని ఆయన మద్దతుదారులు ఒత్తిడి చేస్తున్నారు. మరి దీనిపై కాంగ్రెస్ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.
**ఎందుకీ రగడ..** 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ సమయంలో మొదటి రెండున్నర సంవత్సరాలు సిద్ధరామయ్య, తరువాతి రెండున్నర సంవత్సరాలు డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా ఉండాలని ఒప్పందం చేసుకున్నారు. వాస్తవానికి ఈ ఒప్పందం ప్రకారం ఈ నవంబర్ 20తో సిద్ధరామయ్యకు ఇచ్చిన గడువు ముగిసింది. కానీ సీఎం పీఠం వదులుకోవడానికి సిద్ధరామయ్య సిద్ధంగా లేరు. దీనితో డీకే వర్గం సీఎం పీఠాన్ని శివకుమార్‌కు అప్పగించాలని అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తోంది.

## నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

హైదరాబాద్ : పల్లెల్లో ఎన్నికల సందడి మొదలు కానుంది. రాష్ట్రంలోని పంచాయతీ ఎన్నికలకు గురువారం నుంచి నామినేషన్లు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 27 నుంచి తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ ఎన్నికలను మూడు విడతలుగా నిర్వహించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ ఓటర్లు 1.66 కోట్ల మంది ఉన్నారు. 4,200 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు మొదటి దశలో ఎన్నికలను నిర్వహించనున్నట్లు ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. రెండో విడత ఎన్నికలకు ఈ నెల 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3వ తేదీ నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు.
%ూఃజవతీఅంవఏవత్% మరిన్ని కనుగొనండి లైఫ్ స్టైల్ తెలంగాణ వార్తలు వార్తాపత్రిక యాప్ ఇ-పేపర్ యాప్ రాజకీయ వార్తలు విద్య కోర్సులు బ్రేకింగ్ న్యూస్ స్మార్ట్ వాచ్‌లు జాబ్ నోటిఫికేషన్స్ జిల్లా వార్తలు రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలు, 38,350 వార్డులకు ఎన్నికలు జరగనుండగా మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలు, 36,452 వార్డులకు పోలింగ్‌ను నిర్వహించనున్నారు. ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల కావడంతో ఎన్నికల ప్రవర్తన నియమావళి కూడా అమలులోకి వచ్చింది. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 564 మండలాల్లో గల 12,728 పంచాయతీలు, 1,12,242 వార్డులకు జరిగే ఎన్నికల్లో మొత్తం 1,66,55,186 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఎన్నికల్లో నోటా కూడా ఉండనుంది. రాష్ట్రంలో 2019 జనవరిలో పంచాయతీ ఎన్నికలను నిర్వహించగా వాటికి 2024 జనవరిలో పదవీకాలం పూర్తి కావడంతో ఫిబ్రవరి నుంచి ప్రత్యేక అధికారులకు పాలనా బాధ్యతలు అప్పగించారు.
కలెక్టర్లు, ఎస్పీలతో ఎన్నికల కమిషనర్ సమీక్ష : గురువారం నుంచి పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్నికల కమిషనర్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. నామినేషన్ల ప్రక్రియ, గ్రామాల్లో భద్రత, పోలింగ్ ఏర్పాట్లపై ఆమె చర్చించారు. ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

దిన పత్రిక
తొలి సమయం
గురువారం 27 నవంబర్ 2025

## వనపర్తి జిల్లా నూతన వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి ఘన సన్మానం






తొలి సమయం పెబ్బేరు నవంబర్ 26వనపర్తి జిల్లా నూతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా శ్రీ.గౌ. %ణతీ%. సాయినాథ్ రెడ్డి సార్ గారికి వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్లు ఈ రోజు సార్ కు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. సార్ మాట్లాడుతూ ప్రతి హెల్త్ అసిస్టెంట్ లు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్ లు అందరూ మన ఆరోగ్యశాఖ కు సంబంధించిన జాతీయ కార్యక్రమాలు, తెలంగాణకు సంబంధిన కార్యక్రమాలు అందరూ ముందుండి నడిపించాలని చెప్పినారు.అలాగే గతంలో హెల్త్ అసిస్టెంట్ లు ఈ జిల్లాకు ఏ విధంగాప్రజలకుసేవఅందించారు అలాగే అందించాలని సార్ చెప్పినారుమీకు అన్ని విధాల నేను సహకరిస్తానని హామీ ఇస్తున్నాను.ఇట్టికార్యక్రమంలో వనపర్తి జిల్లా హెల్త్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు

## ప్రాథమిక హక్కులు వినియోగించుకోవాలి ప్రాథమిక విధులు పాటించాలి.






### శ్రీమతి వి రజని సీనియర్ సివిల్ జడ్జ్. జిల్లా న్యాయ సేవ అధికారి

తొలి సమయం పెబ్బేరు నవంబర్ 26బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్నిపురస్కరించుకొని వనపర్తి జిల్లా పెబ్బేరులోని మత్స్యశాఖ కళాశాలలో విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గారు మాట్లాడుతూ అధికరణ 32 రాజ్యాంగానికి గుండె వంటిది అని అన్నారు. ఏ వ్యక్తికైనా ప్రాథమిక హక్కులకుభంగంకలిగినప్పుడు ఆ వ్యక్తి 32 అధికరణ ప్రకారం సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చు అని తెలియజేశారు. ప్రాథమిక హక్కులనువినియోగించుకుంటున్న విధంగానే ప్రాథమిక విధులను పాటించవలసిన బాధ్యత ప్రతి పౌరుడు పైన కూడాఉందిఅనితెలియజేశారు. ప్రతి పౌరుడు కూడా రాజ్యాంగం పట్ల మరియు రాజ్యాంగం కల్పించిన హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి అని తెలియజేశారు. అధికరణ 39 ప్రకారం అర్హులైన వారు ఉచిత న్యాయ సహాయం కోసం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించవచ్చని అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ శ్రీదేవి, రఘు మరియు కళాశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్. సకారం పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా. రాజనీతి శాస్త్ర అధ్యాపకులను జిల్లా విద్యాధికారి సన్మానం.







తొలి సమయం పెబ్బేరు నవంబర్ 26 భారతదేశ ప్రజలమైన మేము, భారత దేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన, విశ్వాసం,నమ్మకం,ఆరాధనల్లో స్వాతంత్ర్యాన్ని,హోదాల్లోనూ, అవకాశాల్లోనూసమానత్వాన్ని చేకూర్చడానికి మరియు వారందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతీయ ఐక్యతను మరియు సమగ్రతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్నిపెంపొందించడానికి 1949, నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ ఎంపిక చేసుకొనిశాసనంగారూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకుమేముసమర్పించుకుంటున్నాం.మొదలైన అంశాలు భారత రాజ్యాంగ పీఠికలో ఉంటాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లాలోని వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాలల రాజనీతి శాస్త్ర అధ్యాపకులను వనపర్తి జిల్లా డి ఐ ఈ ఓ ఎర్ర అంజయ్య పెన్నులు అందజేస్తూ, శాలువాలతో సన్మానించడం జరిగింది. సన్మానం పొందిన వారిలో సి కృష్ణయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేర్, వెంకట్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల పాన్గల్, లక్ష్మీనారాయణ ప్రభుత్వ జూనియర్ కళాశాల విపనగండ్ల, శేషయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల గోపాల్పేట్, వీరయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ఖిల్లా ఘనపూర్ అధ్యాపకులను శాలువాలతో సత్కరించడం జరిగింది.

## చిన్నారులచే ఎల్లో డే నిర్వహించిన కృష్ణవేణి హైస్కూల్లో పెబ్బేరు






తొలి సమయం పెబ్బేరు నవంబర్ 26శ్రీకృష్ణవేణి హై స్కూల్ పెబ్బేర్ నందు ప్రీ ప్రైమరీ చిన్నారులచే ఎల్లోడేని నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలోవిద్యార్థులందరూ ఎల్లో కలర్ డ్రెస్సులు ధరించిఎల్లోకలర్కలిగినటువంటి పండ్లను మరియు ఆహార పదార్థాలను తయారుచేసి ఎల్లో కలర్యొక్కఉపయోగాల మరియు ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది పసుపుకలరుఅన్నిశుభకార్యాలకు చాలా పవిత్రంగా వాడుతారని మరియు అంటిబెటిక్ గా మరియు విద్యార్థుల యొక్క కాన్సన్ట్రేషన్ పెరగడానికి కూడా యెల్లో కలర్ ఉపయోగపడుతుందని మరియు రవాణాకు సంబంధించినటువంటి స్కూల్ బస్సులు గాని మరియు ప్రత్యేకమైన బోర్డ్స్ గాని ఎల్లో కలర్ లో ఉంటాయని ఎల్లో కలర్ మానవులకంతా ఆకర్షణీయంగా ఉంటుందని ఈ డే యొక్క ప్రాముఖ్యత విద్యార్థులు స్వతాగా తెలియజేయడం జరిగింది ఇక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ ఎం రాఘవేందర్ గౌడ్ ప్రధానోపాధ్యాయులు రాజేందర్ గౌడ్ మహిళా టీచర్లు శశికళ పద్మ ప్రవల్లిక మానస అనూష సురేఖ జ్యోతి నహిత సుల్తానా మహాలక్ష్మి మిగతా ఉపాధ్యాయ బృందం సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## జరగబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ కొరకు బిఆర్ఎస్ దిశ నిర్దేశం



తొలి సమయం నర్సింహులపేట నవంబర్ 26 : నర్సింహులపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జరగబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ కొరకు దిశ నిర్ధేశం చేయుటకు గౌరవనీయులు డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే %ఐూ% రెడ్యానాయక్ గారుమధ్యాహ్నం 1:00 గంటలకు నర్సింహులపేట మండలానికి వస్తున్నారు, కార్యకర్తల సమావేశం కలదు ,ఈ కార్యక్రమానికి %దీ=ూ% పార్టీ అనుబంధ సంఘాల నాయకులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు కార్యకర్తలు సకాలంలో హాజరుకావాలని కోరుచున్నారు,స్థలం రాఘవ రెడ్డి ఇంటి దగ్గర మైదం దేవేందర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింహులపేట సోషల్ మీడియా వారియర్ వీరన్న.

## విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలు సృజనను పెంచే విదంగా ఉన్నాయి...

### విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలు సృజనను పెంచే విదంగా ఉన్నాయి...

### జిల్లా విద్యాధికారి దక్షిణమూర్తి

### మహబూబాబాద్ జిల్లాస్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు






తొలి సమయం, మహబూబాబాద్ నవంబర్ 26: రెండు రోజులుగా కొనసాగుతున్న మొహబ్బత్ జిల్లా బాలల వైజ్ఞానిక ప్రదర్శన నేడు తెలంగాణ మోడల్ స్కూల్ మహబూబాబాద్ లో ముగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి మాట్లాడుతూ రెండు రోజులుగా ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొనడం జరిగిందని పిల్లలు ప్రదర్శించినటువంటి ప్రదర్శనలు చూడముచ్చటగా వాళ్లలో సృజనాత్మకతను పెంపొందించేటువంటి విధంగా ఉన్నాయని ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కూడా కొనసాగించి విద్యార్థులందరూ కూడా గొప్ప సైంటిస్టులుగా ఎదగాలనిఅన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా సైన్స్ అధికారి అప్పారావు గారు మాట్లాడుతూ గత రెండు రోజులుగా ఏర్పాటు చేసినటువంటి వైజ్ఞానిక ప్రతిష్టలు దాదాపుగా 5000 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ యొక్క ప్రదర్శనలు తొగత రెండు రోజులుగా ఏర్పాటు చేసినటువంటి వైజ్ఞానిక ప్రతిష్టలు దాదాపుగా 5000 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ యొక్క ప్రదర్శనలు తి లగించడం జరిగిందని. ఇందులో భాగంగా ఇన్స్పైర్ మరియు%=ాదీఎ%లో భాగంగా జూనియర్స్ మరియు సీనియర్స్ విభాగాలలో బహుమతులు అందజేయడం జరుగుతుందని మొదటి స్థానాల్లో వచ్చినటువంటి విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు హాజరు కావాల్సి ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏసీజీ శ్రీరాములు ఫుడ్ కన్వీనర్ ఎంఈఓ రామదాసు మరియు న్యాయ నిర్ణేతలు, కేసముద్రం, బయ్యారం మండలాల ఎంఈవోలు యాదగిరి, దేవేంద్ర చారీ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

## "ప్రతి ఒక్కరూ బాలల హక్కులను కాపాడాలి"



తొలి సమయం తొర్రూరు, నవంబర్ 26 మన దేశంలోని బాలల కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులను సమాజంలోని ప్రతి ఒక్కరూ కాపాడాలని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, స్టేట్ జనరల్ సెక్రటరీ దొనికెన కుమారస్వామి విజ్ఞప్తి చేశారు.

నవంబర్ 20, ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలో గురువారం నాడు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

రాజ్యాంగం బాలల కోసం కూడా ఎన్నో హక్కులను కల్పించిందని, వాటిపై సమాజంలోని ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని, సందర్భం వచ్చినప్పుడు సమస్య పరిష్కారంలో సానుకూలంగా స్పందించి, ఆ హక్కులను కాపాడుతూ సంబంధిత అధికారులకు, సంస్థలకు సహకరించాలని ఆయన కోరారు. బాలలను ముఖ్యంగా కార్మిక వ్యవస్థ నుండి, బాల్య వివాహాల నుండి, సంఘ వ్యతిరేక కార్యకలాపాల నుండి, చట్ట వ్యతిరేక చర్యల నుండి, వయసుకు మించిన పనుల నుండి, లిక్కర్, పాను గుట్కా, గంజాయి, సిగరెట్, గుడుంబా లాంటి మాదక ద్రవ్యాల నుండి, జూదం, పేకాట, బెట్టింగ్ లాంటి అసాంఘిక చేష్టల నుండి అలాగే ప్రస్తుతం సమాజాన్ని పీడిస్తున్న సైబర్ క్రైమ్ నుండి, ఫోన్ ఫోబియా నుండి ఇంకా ఫోన్లలోని అశ్లీల యాపులు, బెట్టింగ్ యాపులు, తదితర బాలలను తప్పుతోవ పట్టించే మార్గాల నుండి కాపాడాలని దొనికెన కుమారస్వామి అన్నారు. ప్రధానంగా బాలలు ఏదో ఒక బడిలో చదువుకుంటూ ఉండాలని, స్వేచ్ఛగా ఆడుతూ పాడుతూ ఆనందంగా గడపాలని, స్వతంత్రంగా, నిర్భయంగా భావ వ్యక్తీకరణ చేయునట్లు ప్రోత్సహించాలని, తన తాహతుకు తగిన క్రియేటివిటీ పనులను చేసుకునేటట్లు చూడాలని, బాలల లోని రకరకాలైన ప్రతిభా పాటవాలను ప్రదర్శించేటట్లు చూడాలని, వ్యక్తిత్వాన్ని, నడవడిని, గొప్ప గొప్ప లక్షణాలను, నాయకత్వ లక్షణాలను, సమయస్ఫూర్తి, ఆపద సమయంలో ధైర్యంగా ఉండునట్లు, కష్ట కాలంలో మనో నిబ్బరం పెంపొందించుకునేటట్లు, సహకారం, సానుకూల దృక్పథం, త్యాగం, క్రీడా స్ఫూర్తి తదితర లక్షణాలు పెంపొందించుకునేటట్లు చూడాలని దొనికెన సమాజం లోని అన్ని వర్గాల వారికి విజ్ఞప్తి చేశారు. నేటి బాలలే రేపటి దేశ సంపదయని, గొప్ప సంస్కృతి వారసత్వంగా ఉన్న దేశంలో ఆ సంస్కృతికి భావి చోదకులు బాలలేనని, అందుచేత బాలల ఎదుగుదల గొప్పగా ఉంటేనే రేపటి తరాన్ని గొప్పగా తయారు చేయవచ్చని కుమారస్వామి తెలిపారు.

**కృతజ్ఞతలు, ధన్యవాదములతో.. మీ సోదరుడు,. దొనికెన కుమారస్వామి, సామాజికవేత్త**

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





తొలి సమయం దేవరుప్పుల నవంబర్ 26 దేవరుప్పుల మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం రోజు భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఇంటర్ జిల్లా విద్యాధికారి కల్లూరి జితేందర్ రెడ్డి సూచనల మేరకు ఇంచార్జి ప్రిన్సిపాల్ కొలెపాక భాస్కర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు పి రాధిక మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కొలెపాక భాస్కర్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారానే దేశంలోని ప్రజలందరూ సుఖశాంతులతో జీవిస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి అరుణాకర్,హరిత కుమారి,చైతన్య రహీమున్నీసా, సలేహబాను,అనురాధ,భవాని సైదులు,నరేష్,రవీందర్, పులి వెంకటేశ్వర్లు,మహేష్,ఉదయ్, రాపోలు శ్రీనివాస్,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మిక కర్షక మైత్రి వర్ధిల్లాలి

### కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ ల నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలి

### 4లేబర్ కోడ్ లను రద్దు చేసి 29 చట్టాలను ఎదావిధిగా కొనసాగించాలి




తొలి సమయం, ఇల్లందునవంబర్, 26.స్థానిక మెయిన్ రోడ్ లో సీఐటియు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం మూడు సంఘాల ఆద్వర్యం లో మార్కెట్ మెయిన్ రోడ్డు పై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్ కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ గత రెండేళ్ల క్రితం బీజేపీ అధికారం లో ఉన్న భారత ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చింది దానికి నిరసనగా రైతాంగం మొత్తం డిల్లీలో నిరవదిక సమ్మె లోకి దిగారు.700 పై చిలుకు రైతులు అమరులైనారు ఏడాది పాటు జరిగిన నిరసన కార్యక్రమాన్ని తట్టుకోలేని నరేంద్రమోడీ జాతికి క్షమాపానలు చెప్పి నల్ల చట్టాలను వినేక్కి తీసుకొన్నాడు. ఈ నెల 21న 4కార్మికుల శ్రుతుల పేరిట నోటిఫికేషన్ జారీ చేశారు. దాన్ని పత్రికలు పతాక శీర్షిక విడుదల చేశాయి.1845నుండి కార్మికులు ఒకటొకటిగా సాధించుకున్న చట్టాలను రద్దు చేయడం వాటిస్తానే 4లేబర్ కోడ్ లను తేవడం జరిగింది.5లేబర్ కోడ్ లను రద్దు చేయాలని వారు కోరారు. లేని ఎడల కార్మిక, కర్షకులు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి తాళ్లూరి కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం లో మోహనరావు, ఆర్ బి జే రాజు, ఎస్ విజయ కుమార్, గొట్టిపర్తి శ్రీకాంత్,వీరయ్య,లక్ష్మీనారాయణ,సంతోష,భవన్,సరిత, భవాని, హెప్సీ, అమీరున్నిస,చాందినీ తదితరులు పాల్గొన్నారు.






## సీనియర్ న్యాయవాది దంతాల ఆనందును సన్మానించిన వాకర్స్ క్లబ్ సభ్యులు

తొలి సమయం, ఇల్లందునవంబర్, 26. భారత రాజ్యాంగం ఆమోదం పొందిన నవంబర్ 26వ తేదీన నిర్వహించే రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సింగరేణి గ్రౌండ్‌లో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందు సీనియర్ న్యాయవాది, వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు దంతాల ఆనంద్ మాట్లాడుతూ దేశ ప్రజలందరూ సత్వర న్యాయం, సమానత్వం, స్వాతంత్రం వంటి రాజ్యాంగబద్ధమైన మౌలిక విలువలను పాటిస్తూ జీవించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం ప్రజలకు ప్రసాదించిన హక్కులు మాత్రమే కాక, విధులనూ గుర్తించి దేశాభివృద్ధి పట్ల ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరాన్ని వివరించారు. రాజ్యాంగ రూపకర్త భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన సుదూర దృష్టి, సమానత్వంపై నమ్మకం దేశ ప్రగతికి మార్గదర్శకమని వ్యాఖ్యానించారు.అనంతరం దంతాల ఆనంద్ ని వాకర్స్ క్లబ్ సభ్యులు మెమొంటో అందజేసి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు, గాయత్రి పరివార్ సభ్యులు మరియు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# వెలుగుమట్లలోని నారాయణ జూనియర్ కాలేజీ అవకతవకలపై అధికారుల నిర్లక్ష్యం తగదు.పీడీఎస్‌యూ

### అవకతవకలు బయటపెట్టినా కదలని వ్యవస్థం

### ఆడిషనల్ కలెక్టర్ కి వినతి

### విద్యార్థుల కేకలు పట్టించుకోని అదనపు కలెక్టర్‌పై పీడీఎస్‌యూ మండిపాటు.



తొలి సమయం, ఖమ్మంనవంబర్, లో జరుగుతున్న తీవ్రమైన అవకతవకలు, విద్యార్థులపై అసభ్య ప్రవర్తన, అక్రమ అడ్మిషన్లు, అనధికారిక బ్రాంచ్‌లు, అధిక ఫీజుల దోపిడీపై పీడీఎస్‌యూ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గారికి వినతిపత్రం ఇచ్చినా కూడా, విద్యార్థుల సమస్యలపై ఎలాంటి స్పందన లేకపోవడం చాలా బాధాకరం. విద్యార్థుల భద్రత, భవిష్యత్తు వంటి కీలక అంశాలను కూడా వినలేని పరిస్థితిలో జిల్లా ఆడిషనల్ కలెక్టర్ గారు ఉన్నారేమో అనిపిస్తోంది" ఖమ్మం డివిజన్ ప్రధాన కార్యదర్శి యశ్వంత్ కుమార్ నగర అధ్యక్షులు హరిచంద్ర ప్రసాద్ లు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల కన్నీటి కేకలు వినిపించేంత వరకు అధికారులు నిద్రలో ఉన్నారా?" అని పీడీఎస్‌యూ నాయకులు అధికారులను ప్రశ్నించారు.ఈ సందర్భంగా ఖమ్మం డివిజన్ ప్రధాన కార్యదర్శి యశ్వంత్ కుమార్ నగర అధ్యక్షులు హరిచంద్ర ప్రసాద్ లు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులపై అసభ్యకరమైన, అవమానకరమైన మాటలు ఉపయోగించిన అధ్యాపకులపై ఇప్పటికీ చర్యలు లేకపోవడం విద్యార్థుల్లో భయాన్ని కలిగిస్తోందని అయినా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు జిల్లాకలెక్టర్ అధికారులు స్పందించక పోవడం దుర్మార్గం అని అధికారుల పైన వారు మండి పడ్డారు. అదేవిధంగా, నారాయణ జూనియర్ కాలేజీ వెలుగుమట్లలోని క్యాంపస్ కు అనుమతి లేకుండా అడ్మిషన్లు ఇవ్వడం, తరగతులను ఇతర చోట్ల నిర్వహించడం, అనధికారిక బ్రాంచ్‌లు నడపడం వంటి అంశాలపై కూడా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ, కలెక్టర్ కార్యాలయం స్పందించకపోవడం పట్ల పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం జిల్లా అధికారుల పైన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. కావున ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు స్పందించినారాయణ కాలేజీ లో ని విద్యార్థుల పైన అసభ్య ప్రవర్తన చేసిన మ్యాథ్స్ లెక్చరర్ అధ్యాపకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీఅనుమతి లేని నారాయణ కాంపస్ వెలుగు మాట్లా లోని బిల్డింగ్ లో అడ్మిషన్లను వెంటనే నిలిపివేయాలి.అక్రమంగా నడుస్తున్న బ్రాంచ్‌లను తక్షణం సీజ్ చేయాలి.విద్యార్థుల ఫిర్యాదులపై స్వతంత్ర విచారణ కమిటీ ఏర్పాటు చేయాలి.చివరగా,వెంటనే సమగ్ర చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ ఖమ్మం డివిజన్ నాయకులు తరుణ్, సిద్దు, అశోక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజా ఉన్నత పాఠశాల (జెడ్ పి హెచ్ ఎస్) దాట్ల విద్యార్థులకు అంతర్జాతీయ గుర్తింపు







### ఉత్తర అమెరికా తెలుగు సంఘం నిర్వహిస్తున్న అంతర్జాతీయ బాల రచయితల సమ్మేళనంలో పాల్గొనటానికి ఆహ్వానం

తొలి సమయం దంతాలపల్లి నవంబర్ 26: ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా ప్రపంచ సాహిత్య వేదిక ప్రతిష్టాత్మకంగా నవంబర్ 30, 2025 ఆదివారం అంతర్జాలంలో ప్రతిష్టాత్మకంగా 13 గంటల పాటు బాలసాహిత్య భేరి పేరుతో "అంతర్జాతీయ బాల రచయితల సమ్మేళనం" నిర్వహిస్తుంది. ఈ విశేషమైన కార్యక్రమంలో పాల్గొనటానికి తెలంగాణ రాష్ట్రం, మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండలం, దాట్ల విద్యార్థులు కొమ్ము పల్లవి, తూర్పటి శిరీష, జంపాల కావ్యశ్రీ లు ఎంపికైనారు. కథ, వచన కవిత్వం, గేయం, పద్యం విభాగాల్లో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు విద్యార్థిని విద్యార్థులు 101 మంది కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ చిన్నారులు వచన కవిత్వం,గేయం, పద్య విభాగాలలో ఎంపికైనారని, ఒక్కొక్కరు మూడు నిమిషాల పాటు మాట్లాడతారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య తమ హర్షాన్ని ఒక ప్రకటనలో తెలియజేశారు. విశ్వవిద్యాలయాల వైస్ చాన్స్ లర్లు, కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు, ప్రఖ్యాత బాల సాహితీవేత్తలు, జాతీయ అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొంటున్న ఈఅంతర్జాతీయ కార్యక్రమంలో తమ పాఠశాల విద్యార్థినికి అరుదైన అవకాశం కల్పించిన తానా అధ్యక్షులు డాక్టర్ నరేన్ కొడాలి కి, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ తోటకూర ప్రసాద్ కి, సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్కి ధన్యవాదాలు తెలియజేశారు

## స్వాములకు బిక్షా పెట్టిన ముస్లిం వ్యక్తి యూసుఫ్



తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 26: మహబూబాబాద్ మున్సిపల్ 6వ వార్డు బేతోలుకు చెందిన షేక్ యూసుఫ్ భక్తులకు మంగళవారం బేతోలు శివారు సాలార్ తండ సమీపంలో ఉన్న కుటీరం వద్ద స్వాములందరికీ బిక్ష కార్యక్రమం నిర్వహించారు. స్వాముల ఆశీస్సులతో జీవితం సుఖశాంతులతో సాగాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. షేక్ యూసుఫ్ స్వాములకు స్వీట్లు వడ్డించి బిక్ష సేవ చేశారు. ఈ సందర్భంగా ఆయురారోగ్యాలు. సుఖసంతోషాలు. నిండునూరేళ్ళ ఆయుష్షుతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం గురు స్వాములు తదితర భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

దిన పత్రిక తొలి సమయం
గురువారం 27 నవంబర్ 2025

### అర్జునవాడలో విషాదం

### బిఆర్ఎస్ నాయకుడు కత్తి బాలకృష్ణ తండ్రి గోపయ్య అకాల మృతి



సుజాతనగర్ తొలి సమయం నవంబర్ 26 నేతల పరామర్శలతో అర్జునవాడ గ్రామం విషాదంలో మునిగింది సుజాతనగర్ మండలం అర్జునవాడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు కత్తి బాలకృష్ణ తండ్రి కత్తి గోపయ్య అకాల మరణం గ్రామాన్ని శోకంలో ముంచింది వార్త తెలిసిన వెంటనే బిఆర్ఎస్ జిల్లా నాయకులు వనమా రాఘవేందర్ రావు ఫోన్ చేసి పరామర్శించారు కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య వారి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు వారి వెంట లక్ష్మీదేవిపల్లి మాజీ సర్పంచ్ బానోత్ లక్ష్మణ్, చిట్లూరి సుధీర్ కుమార్, ఒడుగుల శ్రీకాంత్, సంజయ్ మహారాజ్, గంగపురి పూర్ణచంద్రరావు, కత్తి సర్వయ్య, కత్తి వెంకటేశ్వర్లు, కత్తి వెంకట నరసయ్య, కత్తి రాములు కుమార్ తదితరులు గోపయ్య గారి కుటుంబాన్ని పరామర్శించారు గ్రామం మొత్తాన్ని విషాద వాతావరణం చుట్టుముట్టింది.

## అయోధ్యలో ధ్వజారోహణంపై పాక్ అవాకులు- నీతులు చెప్పటం మానుకోవాలని భారత్ చురకలు

### పాకిస్థాన్ వ్యాఖ్యలను తోసిపుచ్చిన భారత్- తమ దేశంలో మానవహక్కులపై దృష్టి సారించాలని పాక్‌కు హితవు



అయోధ్య ధ్వజారోహణ క్రతువుపై పాక్ వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఇతరులకు పాఠాలు చెప్పే నైతికత దాయాదికి లేదని చురకలు వేసింది. వారి దేశంలో దారుణంగా ఉన్న మానవ హక్కుల రికార్డ్‌పై దృష్టి సారించాలని హితవు పలికింది. హిందువులకు ఎంతో ముఖ్యమైన భావోద్వేగ, ఆధ్యాత్మిక క్షణాల వేళ పాకిస్థాన్ అవాకులు చెవాకులు పేలింది. ఎలాంటి ఆధారాలు లేకుండా ముస్లింల పట్ల భారత్ వివక్ష చూపుతోందని, ముస్లిం సంస్కృతిని, వారసత్వాన్ని నిర్మూలిస్తోందంటూ ఆరోపించింది. పాక్ వ్యాఖ్యలపై విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ స్పందించారు. దాయాది వ్యాఖ్యలను ఆయన తోసిపుచ్చారు. మతతత్వం, అణచివేత, మైనారిటీల పట్ల అనుచితంగా ప్రవర్తించే చరిత్ర కలిగిన పాకిస్థాన్‌కు ఇతరులకు నీతివాఖ్యాలు చెప్పే నైతికత లేదని జైశ్వాల్ తెలిపారు.

అయోధ్యలో రామాలయం పూర్తికి సంకేతంగా ధ్వజారోహణ క్రతువు జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొని కాషాయ ధ్వజాన్ని ఎగురవేశారు.

అయోధ్యలోని భవ్య రామమందిర నిర్మాణం పూర్తి కావటంతో శతాబ్దాలనాటి గాయాలు, బాధలు నయమవుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఆలయ నిర్మాణం పూర్తికి సూచికగా కాషాయధ్వజాన్ని ఎగురవేసిన ప్రధాని, దేశ సాంస్కృతిక పునరుజ్జీవనానికి ఇది ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించే రోడ్‌మ్యాప్‌ను ప్రకటించిన మోదీ, రామరాజ్యం దేశ భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు

బంగ్లాదేశ్ ప్రభుత్వ విజ్ఞప్తిని పరిశీలిస్తున్నాం : భారత్

మరోవైపు బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను తిరిగి అప్పగించాలని అక్కడి ప్రభుత్వ విజ్ఞప్తిపైనా రణధీర్ జైశ్వాల్ స్పందించారు. బంగ్లా ప్రభుత్వ విజ్ఞప్తిని పరిశీలిస్తున్నామని వెల్లడించారు. "బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను తిరిగి అప్పగించాలని అక్కడి ప్రభుత్వం నుంచి విజ్ఞప్తి వచ్చింది. ప్రస్తుతం నడుస్తున్న అంతర్గత న్యాయ ప్రక్రియను నడుస్తున్నందున ఈ విజ్ఞప్తిని పరిశీలిస్తున్నాం. బంగ్లాదేశ్ ప్రజల ప్రయోజనాలతో పాటు శాంతి, ప్రజాస్వామ్యం కోసం కట్టుబడి ఉన్నాం." అని రణ్‌ధీర్ జైశ్వాల్ అన్నారు.

భారత్ నుంచి సమాధానం కోసం ఎదురుచూస్తున్నాం : బంగ్లాదేశ్

మరోవైపు హసీనా అప్పగింతపై భారత్ నుంచి ఎలాంటి స్పందన రాలేదని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం వెల్లడించింది. ఈ విషయంపై వారంలో స్పందిస్తారని తాను అనుకోవట్లేదని, కానీ తాము భారత్ నుంచి సమాధానం ఆశిస్తున్నామని అక్కడి విదేశాంగ శాఖ సలహాదారు తౌదీశ్ హుస్సేన్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని, ఆమె దోషిగా తేలినందున తిరిగి అప్పగించాలని అన్నారు.

అంతకుముందు బంగ్లాదేశ్ నుంచి పారిపోయి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న షేక్ హసీనాను తమకు అప్పగించాల్సిందిగా మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం భారత ప్రభుత్వాన్ని ఇప్పటికే పలుమార్లు కోరింది. ఆమె దేశం విడిచి పారిపోయిన నిందితురాలని, అందుకే ఆమెకు బంగ్లాదేశ్ అంతర్జాతీయ ట్రైబ్యునల్ మరణ దండన విధించిందని చెబుతూ ఆమెను తమకు అప్పగించాలని అక్కడి ప్రభుత్వం ఒత్తిడి తెస్తోంది.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు ఉండాలి

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని.**
**ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు.**
**నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి**
**మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ సజావుగా జారీ చేయాలి.**
**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ రాణి కుమిదిని..**
**పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్.**



**తొలి సమయం మహబూబాబాద్, నవంబర్. 26.** పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సీపీలతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మహబూబాబాద్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పి డాక్టర్ శబరీష్, రెవెన్యు అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలను మూడు విడుతలలో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని, డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికల సంబంధించి గ్రామానికి నవీకరించిన చేసిన రిజర్వేషన్లు, ఏ విడత పోలింగ్ ఉంటుంది, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు వెంటనే టి-పోల్ వెబ్ సైట్, యాప్ లో నమోదు చేయాలని అన్నారు. టి-పోల్ వెబ్ సైట్, యాప్ లో వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలని అన్నారు. నవంబర్ 23న ఫైనల్ చేసిన ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని , పోలింగ్ కేంద్రాలలో మంచి వెలుతురు, ఫర్నిచర్, పవర్ సరఫరా వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 27న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు పంచాయతీ పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు . నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని అన్నారు.

పంచాయతీ ఎన్నికలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన నవంబర్ 30 న సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసి చెల్లుబాటైన నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని అన్నారు. అభ్యర్థుల జాబితా పై అప్పిళ్ళ కోసం డిసెంబర్ 01, సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంటుందని, డిసెంబర్ 2 నాడు ఆపిళ్ళ పరిష్కరించాలని, నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 03 మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంటుందని, అదే రోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయాలని అన్నారు .

నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పిళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు.

జిల్లాలో ఉన్న ప్రింటర్లకు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయవద్దని ఆదేశాలు జారీ చేయాలని, ఎన్నికల ప్రచారం సంబంధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు ఎన్నికల కమిషనర్ సూచించారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటి

జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపద్యంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఎం.సి.సి అమలులో నిర్వహించే తనిఖీల లో నగదు, బంగారం, ఇతర పరికరాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలని, సీజ్ చేసిన పరికరాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించేందుకు ఏ అధికారి ముందు హాజరు కావాలని వివరాలు ఆ రసీదు లో ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్.పి.సీ.ఈ.ఓ పురుషోత్తం, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, డి.ఈ.ఓ దక్షిణామూర్తి, పిడి హౌసింగ్ హనుమనాయక్, ఆర్డీవో సాయి చరణ్, డి ఎం సివిల్ సప్లై కృష్ణవేణి, కృష్ణవేణి, డివిజన్ పంచాయతీ అధికారి పుల్లారావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్ కుమార్, పర్యవేక్షకులు దామోదర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ల రద్దు వరకు పోరాటమే మార్గం




సుజాతనగర్ తొలి సమయం నవంబర్ 262020 ఢిల్లీలో ప్రతిధ్వనించిన రైతాంగ ఉద్యమ స్ఫూర్తిని పునరుద్ధరిస్తూ, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు సుజాతనగర్ మండలంలో రైతు సంఘం, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సుజాతనగర్ సెంటర్లో ధీటైన నిరసన కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు కున్సోత్ ధర్మ మాట్లాడుతూ"కంపెనీలకు బానిసలుగా రైతులను మార్చే నల్ల చట్టాలు మోడీ ప్రభుత్వం తెచ్చిందిబీ రైతుల భూములను లాక్కొని రైతులను కూలీలుగా మార్చే కుట్రను దేశం ఎదుర్కొన్నది" అని తీవ్ర విమర్శలు గుప్పించారు. 2020లో జరిగిన ఢిల్లీ రైతు ఉద్యమం సుదీర్ఘ పోరాటం ఫలితంగా 700 మంది రైతులు ప్రాణత్యాగం చేశారని, వారి త్యాగాల వల్లనే కేంద్రం మొట్టమొదటిసారిగా రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేసిందని గుర్తుచేశారు.

ధర్మ మాట్లాడుతూ"%మీర్రా% చట్టబద్ధం చేస్తామని, రైతు రుణమాఫీ చేస్తామని, 50 ఏళ్ల పైబడిన రైతులకు పెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీలన్నీ మోసమయ్యాయి" అని ప్రభుత్వాన్ని నిప్పుల మీద కూర్చోబెట్టారు.

ఇంకా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల భద్రత, హక్కులు, హామీలను పూర్తిగా నీరుగార్చే విధంగా కేంద్రం వ్యవహరిస్తోందని ధర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుతున్నాయని హెచ్చరించారు.

"రైతులకు ఇచ్చిన హామీలు అమలు అయ్యే వరకు%ొా% నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు అయ్యే వరకు%ొా% ఢిల్లీ రైతాంగ ఉద్యమ స్ఫూర్తితో మహా పోరాటాలు కొనసాగుతాయి" అని ధర్మ ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు వీర్ల రమేష్, రైతు సంఘం మండల అధ్యక్షులు నల్లగోపు పుల్లయ్య, చింతల శ్రీనివాసరావు, మల్లేష్, కాసు శ్రీనివాస్ రెడ్డి, షర్టు నరసింహారావు, సోలానగర్ అత్తమ్మ, బత్తుల కళావతి, గడ్డం సురేందర్ తదితరులు పాల్గొన్నరూ

## రైతులకు గుడ్‌న్యూస్- మార్కెట్లోకి కొత్త డివైజ్-ఇకపై 2 నెలల వరకు ఫ్రెష్‌గా టమాటా!

: టమాటా సాగు చేసే రైతులు ఇకపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ధర తగ్గితే టమాటాలను రోడ్డుపై పారబోయాల్సిన పనిలేదు. 'స్మార్ట్ ప్రిజర్వేషన్ సిస్టమ్' వచ్చేసింది. ఇందులో టమాటాలను నిల్వ చేస్తే 60 రోజుల పాటు కుళ్లిపోకుండా, పాడైపోకుండా తాజాగా ఉంటాయి. ధర లేనప్పుడు కర్షకులు ఈ 'స్మార్ట్ ప్రిజర్వేషన్ సిస్టమ్'లో టమాటాలను నిల్వచేసి మంచి ధర వచ్చినప్పుడు అమ్ముకోవచ్చు. దీంతో రైతులు మంచి లాభాలను పొందొచ్చు. మరి ఈ 'స్మార్ట్ ప్రిజర్వేషన్ సిస్టమ్'ను ఎవరు తయారుచేశారు? ఇది ఎలా పనిచేస్తుంది? తదితర విషయాలు తెలుసుకుందాం.

కర్ణాటక దావణగెరె జిల్లాలోని బాపూజీ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (%దీ×జు%) కళాశాల సిబ్బంది, విద్యార్థుల బృందం టమాటాలను 45- 60 రోజుల వరకు తాజాగా ఉంచగల కొత్త స్మార్ట్ ప్రిజర్వేషన్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసింది. దీంతో టమాటా సాగు చేస్తున్న రైతులకు ఉపశమనం లభించింది.

ఎందుకంటే టమాటాకు రేట్లు లేక కొన్నిసార్లు కర్షకులు తీవ్ర ఇబ్బందులు పడతారు. కొందరు కర్షకులు నిరాశ, అసహనంతో రోడ్డుపై పారబోస్తారు. అయితే కొత్త స్మార్ట్ ప్రిజర్వేషన్ సిస్టమ్ ఆ కష్టాలను తీర్చనుంది. ఇందులో ధరలు మెరుగుపడే వరకు రైతులు తాము పండించే టమాటా పంటను నిల్వ చేసుకోవచ్చు. మంచి ధర వచ్చినప్పుడు వాటిని అమ్ముకోవచ్చు.

%రెండు నెలలపాటు ఫ్రెష్‌గా టమాటాలు

సాధారణ రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేసిన టమాటాలు రెండు వారాల వరకు తాజాగా ఉంటాయి. ఆ తర్వాత అవి రంగు మారిపోవడం, కుళ్లిపోవడం జరుగుతుంటుంది. అయితే 'స్మార్ట్ ప్రిజర్వేషన్ సిస్టమ్'లో టమాటాలను నిల్వ చేస్తే అవి దాదాపు రెండు నెలల వరకు తాజాగా ఉంటాయి. దీంతో రైతులకు నష్టాలను తగ్గించడంలో సహాయపడుతుంది.

'స్మార్ట్ ప్రిజర్వేషన్ సిస్టమ్' ఆవిష్కరణను తమ క్యాంపస్‌లో విజయవంతంగా పరీక్షించామని %దీ×జు% ప్రిన్సిపల్ హెచ్‌బీ అరవింద్, బయోటెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ శ్రుతి తెలిపారు. స్మార్ట్ ప్రిజర్వేషన్ సిస్టమ్ లోపల ఉంచిన టమాటాలు 60 రోజుల తర్వాత కూడా కుళ్లిపోకుండా, రంగు కోల్పోకుండా మంచి క్వాలిటీతో ఉన్నాయని వెల్లడించారు. మార్కెట్ ధరలు అకస్మాత్తుగా పడిపోయినప్పుడు తరచుగా నష్టాలను చవిచూసే చిన్న, సన్నకారు రైతులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ పరికరం యూవీసీ కాంతి, ఎరుపు కాంతి, నీలిరంగు కాంతి, ఆకుపచ్చ కాంతి, ధ్వని తరంగాలు ద్వారా పనిచేస్తుంది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101